

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 292 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 19, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# రాజ్యాధికారంలో.. రాబందులు !

**దేశ రాజకీయాలను బలవంతంగా శాసిస్తున్నారు**





- రాజ్యాధికార పాలన కోసం నియంతలు పోట్లాడుతున్నారు
- రాజ్యాధికారం ఎవరిది రాజ్యాన్ని పాలిస్తున్నది ఎవరు
- ప్రస్తుత ప్రభుత్వాల రాజ్యాధికారాలలో మంచికన్నా చెడే మించిపోతున్నది
- దేశవ్యాప్తంగా డ్రగ్స్ సెంటర్లు పెట్టరేగిపోతున్నాయి
- విష సంస్కృతి లక్షణాలను దేశవ్యాప్తంగా వ్యాపింప చేస్తున్నారు
- సుప్రీంకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఈసీ నడుస్తుంది
- బ్రతికున్న వ్యక్తులను చనిపోయినట్లుగా చూపిస్తున్నారు
- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఓట్ల చోరీ పోరాటం
- ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు పగలు రాజేస్తున్నాయి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

స్వాతంత్ర భారతదేశంలో శాసించి నోనిదే రాజ్యాధికారం అవుతున్నట్లుగా ఉందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.దేశంలో కొనసాగుతున్న విపత్తు కాలాన్ని పట్టించుకున్న నాధుడే లేడు గాని రాజ్యాధికారం కోసం రాబందుల కన్నా హీనంగా పోట్లాడుతున్నారన్నారు.ప్రశ్నించి పోరాటం చేసే యువతను సర్వనాశనం చేయడం కోసం దేశవ్యాప్తంగా డ్రగ్స్ కేంద్రాలను విచ్చలవిడిగా వాడకంలోనికి తీసుకొచ్చారన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ ప్రజలకు అండగా నిలవాలని పోరాటం చేస్తున్న నేతలలో జాతీయ స్థాయి నేత రాహుల్ గాంధీ - మిగతా 2లో..

## బంగ్లా చొరబాటుదారులకు అండ

ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం

రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా

వివరాలు 5లో



## నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

శాశ్వత పరిష్కారం చూపాలంటూ ఆదేశం

3



## అణగారిన పరిశోధకునికి అరుదైన అవకాశం

జాతీయ సదస్సులో పాల్గొన్న పరిశోధకుడు నమిలే సుమన్

పరిశోధన అంశంపై పేపర్ ప్రజెంట్ చేయనున్నారు

సుమన్‌కు దక్కిన అవకాశంపై పలువురు మేధావులు ప్రశంసించారు

2

## సీఎంను కలిసిన భారత బ్రిటిష్ హై కమిషనర్లు



జై భీమ్ న్యూస్, హైదరాబాద్

తెలంగాణలోఎడ్యుకేషన్ టెక్నాలజీ రంగంలో అభివృద్ధికి సహకారం అందించినందుకు సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ ( లిండీ కామెరోన్) డిప్యూటీ హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్ ( గారెత్ వ్యన్ ఔన్), పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్ మర్యాదపూర్వకంగా సీ.ఎం, ఏ. రేవంత్ రెడ్డి ని కలిశారు. యూ.కే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ (చేవెనింగ్ స్కాలర్షిప్)ను కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు వారు అంగీకరించారు. తెలంగాణ రాష్ట్రం తీసుకురాబోతున్న నూతన విద్యా పాలసీ గురించి వారికి వివరించాను. ఎడ్యుకేషన్, టెక్నాలజీ రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని సీ.ఎం కోరారు. జీ.సీ.సీ , ఫార్మా, నాలెడ్జ్ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీ.ఎం కోరారు. భారత బ్రిటిష్ కమిషనర్లు సానుకూలంగా స్పందించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రాజ్యాధికారంలో రాబందులు

మొదటి పేజీ తరువాయి

సామాజిక రాజ్యాధికారం కోసం తీవ్రంగా పోరాటం చేస్తుండగా రాజకీయ ఎన్నికల నియమాలని చేతుల్లో పెట్టుకొని కీలుబొమ్మల్లా వాడుకుంటూ బ్రతికున్న ప్రజలని చనిపోయినట్లుగా చిత్రీకరిస్తూ వివిధ రాష్ట్రాల ఎన్నికలను నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో ఈసీ నిర్వహించాల్సిన బాధ్యతలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నట్లుగా ఉందన్నారు.ఏ రాష్ట్రంలో ఎన్నికలైనా భారత రాజ్యాంగానికి లోబడి జరగాలని దానికి పూర్తి భిన్నంగా ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఎన్నికలు తీవ్రమైన అలజడులను సృష్టిస్తున్నాయన్నారు.ప్రజలతో సంబంధం లేకుండా ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఎన్నికల సంస్థలను సన్నిహితంగా మలుచుకొని ఏం చేసినా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవాలనే దుర్బుద్ధితో కూడిన దుస్థితులు దేశంలో నెలకొల్పబడ్డాయన్నారు.దేశంలో ఓట్ల దొంగలింపు ఎంతో ప్రమాదమని అది కాస్త పతాక స్థాయికి చేరిపోయిందని తీవ్రంగా విమర్శించారు.భారత రాజ్యాంగాన్ని అణిచివేయాలనే కుట్ర ఆది నుండి జరుగుతున్నప్పటికీ ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగానికి ఎనలేని గౌరవం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం తలవంచక తప్పడంలేదన్నారు.ప్రజలను బాధపెడుతూ ఎన్నికలు జరుపుకోవాలనే ఆలోచన ఎవరి గొప్పతనమోఎవరి కుట్రలో దేశ ప్రజలు ఎప్పుడో గమనించినప్పటికీ రాజ్యాధికారం చేతిలో ఉందని అణిచివేతను ప్రదర్శిస్తూ ఎన్నికల్లో గట్టెక్కుతుండడం అధికార పార్టీలకు సునాయాస మార్గాలైపోయాయన్నారు. రాబందులు ఎంతటి విషపు కుట్రలతో వణ్యప్రాణులను వేటాడుతాయో రాజ్యాధికారంలో కొనసాగుతున్న రాజకీయ నాయకులు ప్రజల మనోభావాలను ఆ రీతిగా వేటాడుతున్నాయన్నారు. భారతదేశంలో జరుగుతున్న ఎన్నికల గురాళిపట్ల విదేశాలు ఇతర దేశాలు దుమ్మెత్తి పోస్తున్నప్పటికిని దేశ పాలన సంస్కృతి మాత్రం ఏ మాత్రం మారడం లేదన్నారు.దానికి తోడు ప్రజలకు ఏమైనా మేలు జరుగుతుందంటే అది కూడా లేదన్నారు.అధికారంలోనికి రావడం కోసమే అన్ని రకాలైన శక్తులను సామాన్య ప్రజలపై ప్రయోగిస్తూ దేశాన్ని పాలించాలనే ఏకైక లక్ష్యాన్ని దుస్సంకల్పంగా పెట్టుకున్నారన్నారు.మతాలను విచ్ఛిన్నం చేస్తూ పాలిస్తున్న కేంద్ర ప్రభుత్వంలోని ప్రధాన నేతలు వాళ్ల కుమార్తెలను ముస్లిం కులస్తులు ఎలా ప్రేమ వివాహాలు చేసుకున్నారో దేశ ప్రజలకు జవాబు చెప్పండి అంటూ నిలదీశారు.దేశంలో బహుజనుల విచ్ఛిన్నం దినదినానికి పెరిగిపోతుందని దానిని అదిమిపట్టి ఐక్యంగా పోరాడితే తప్ప రాజ్యాధికారాన్ని సాధించుకోలేమన్నారు.85 శాతం జనాభా కలిగిన బహుజనులు దేశంలో జరుగుతున్న తప్పుడు ఎన్నికల నియమావళిపై ఎందుకు పోరాటం చేయడం లేదన్నారు.మనోళ్లే మందిని ముంచే పార్టీలలో జోకుడు వ్యవస్థ దారులుగా ఉంటున్నాక బహుజనుల రాజ్యాధికారం ఎట్లా సాధ్యమవుతుందన్నారు.నిజాయితీగా చెప్పాలంటే బహుజనులను కలుపుకొని సామాజిక పరిపాలనను అందించడం కోసం రాష్ట్రస్థాయి పార్టీలలోని కొంతమంది ఉన్నతమైన నాయకులు దేశవ్యాప్తంగా ఐక్యం కావాలని విపరీతమైన పోరాటాలు చేసినప్పటికిని కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలో భాగంగా నలిగిపోయారన్నారు.సాక్షాత్తు ఎన్నికల నియమావళిని శాసించే స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఉన్నాక బహుజనుల ఐక్యత ఎలా సాధ్యమవుతుందన్నారు.ఏ రాష్ట్రంలో చూసిన ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు పగలను రాజేస్తూ ప్రజల మధ్య విద్వేషాలను పెంచుతున్నాయే తప్ప ఏ ఒక్క నాయకుడు నష్టపోయిన దాఖలాలు దేశంలో ఎక్కడ చూసి ఉండమన్నారు.రాజకీయ అధికార దుర్బుద్ధితో ఎక్కువ ఆస్తులు సంపాదించుకోగానే అధికార ఉభలాటం కోసం ప్రజాసేవను బలోపేతం చేస్తున్నామంటూ ప్రతి నాయకుడు సంపాదించుకున్న ఆస్తులను కాపాడుకోవడం కోసం రాజ్యాధికారంలో ఉన్న పార్టీల వైపు మొగ్గుచూపుతూ అధికారాన్ని అంటిపెట్టుకొని జీవిస్తున్నారే తప్ప నిజాయితీగా నిష్పక్షపాతంగా రాజ్యాధికార పాలనలో ఎందుకు ఐక్యం కాలేకపోతున్నారని ప్రశ్నించారు.దేశవ్యాప్తంగా సామాన్యులకు సాధారణ ప్రజలకు యువకులకు ఉన్నటువంటి ఐక్యత రాష్ట్రాలను పాలిస్తున్న నాయకుల్లో ఎందుకు కొరబడిందన్నారు.ఎక్కువగా వ్యాపారాలు చేస్తున్న నాయకులు అందరూ ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలలో కీలకమైన మంత్రి పదవులలో ఉంటుండగా ఆయా నాయకులు వ్యాపారాలను వదిలేసి ప్రజాసేవ కోసం పాటుపడతారని అనుకోవడం పేద ప్రజల మూర?త్వమే కదా అన్నారు.అధికారంలో చేరిపోతే అన్ని వసతులు అన్ని సౌకర్యాలు ఉన్నపాటుగా లభిస్తాయని వాటిని అనుభవించడం కోసమే సాధారణ ప్రజలను జీవితాన్ని ఇచ్చిన ప్రజలను, రాజకీయ భిక్షపెట్టిన తరగతి ప్రజలను మధ్యలో గాలికి వదిలేసి ప్రజాసేవ కోసం పార్టీ మారుతున్నామంటూ అధికార పార్టీల్లోనికి దూకిపోతున్నారన్నారు.రాజకీయ బిక్ష పెట్టిన పార్టీలను వదిలేసి పార్టీలు మారుతున్న సమయంలో రాజకీయ నాయకుల నోటి నుండి వస్తున్న మాటలు రాజ్యాంగాన్ని సైతం బాధపెట్టే విధంగా ఉంటాయన్నారు.ఏకంగా రాష్ట్ర ప్రభుత్వాలనే కూల్చేసే స్థాయికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు సాగుతుండగా ప్రజలు బాగుపడేది ఎలా అంటూ నిలదీశారు.ఎన్నికల పద్ధతులను వంకర మార్గంలో కొనసాగించుకోవడం కోసం అధికార శక్తులు సునాయసమైన మార్గాలను అవలంబిస్తున్నారన్నారు.ఎన్నికల శాఖ అధికారంలో ఉన్న ప్రభుత్వాలకి అనుకూలంగా పనిచేస్తున్నారు తప్ప ప్రజలకు ప్రతిపక్ష పార్టీలకు జవాబుదారీతనాన్ని చూపించడంలో పూర్తిగా విఫలమైపోతున్నాయన్నారు. ఎన్నిసార్లు అడిగిన ఎన్ని సమస్యలను,ఎన్ని తప్పులను ఎన్నికల శాఖల దృష్టికి తీసుకు వస్తున్నప్పటికిని కనీస చర్యలు చేపట్టలేకపోతుండడం ఎన్నికల నియమావళికే పూర్తి విరుద్ధమన్నారు.రాజ్యాధికారం సాధించుకోవడం కోసం బహుజనుల ఐక్యత ప్రాణ త్యాగాలు ఎక్కడో ఎవరి కోసం పాటుపడుతున్నాయో గుర్తుంచుకోండని సవాల్ విసిరారు.సాధారణ ప్రజలను విచ్ఛిన్నం చేస్తేనే నేటి పాలకులకు రాజ్యాధికారం సులభతరంగా చేజిక్కుతుందన్నారు.జాతీయ పార్టీలు అంటూ జనాలను నట్టేట ముంచుతున్నారే తప్ప రాష్ట్ర పరిధిలో ప్రజల అవసరాలను తీర్చలేకపోతున్నారన్నారు.రాజ్యాధికార సాధకులు ఎవరికి మేలు చేయాలో ముందస్తుగానే నిర్ణయించుకొని ప్రజలకు లిఖితపూర్వకమైన హామీ ఇస్తూ రాజ్యాధికారంలోనికి వచ్చినట్లయితే అధికారంలోనికి వచ్చిన ప్రభుత్వం ప్రజలను పట్టించుకోకుండా పోతున్న సందర్భాల్లో ప్రజలకు నిలదీసే స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందన్నారు.రాజ్యాధికారం సాధించిన నేతలు ఎన్ని గంటలు పనిచేయాలో నిర్ణయించుకోవాలన్నారు.ఎన్ని గంటలు పని చేస్తూ ప్రజలకు ఎంత దగ్గరవుతున్నారో ఎంత మేలు చేస్తున్నారో కూడా లెక్కలేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాజ్యాధికారాన్ని రాబందుల్లా దోచుకున్నోళ్లే సాధారణ ప్రజలను నిలువునా ముంచుతున్నారన్నారు. ఏ రాష్ట్రంలో చూసిన పైస రాజకీయాలదే రాజ్యాధికారం అవుతుంది తప్ప నిజాయితీగా ప్రజలకు మేలు చేద్దామన్న నాయకులు కంటికి కనిపించడం లేదన్నారు.అధికారమనేది ప్రజా తీర్పు మేర ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడుతుందా రాబందుల పైరవీలతో చేజిక్కించబడుతుందా రాజ్యాధికారంలో కొనసాగుతున్న నాయకులే పరీక్షించుకోవాలన్నారు.140 కోట్ల జనాభా ఆశలు అడియాసలైపోతున్నాయని చివరకు మహిళల మానభంగాలను కూడా భలే ఉన్నాయంటూ మెచ్చుకునే రీతిలో ప్రభుత్వాల వైపు మొగ్గ చూపుతున్న చిల్లర సంస్కృతిని ఆస్వాదిస్తున్న నేతలు వేల సంఖ్యలో కలరన్నారు.79 సంవత్సరాల భారతదేశపు చరిత్రలో ఈసీ ఇంత అడ్డగోలుగా ఎప్పుడు ప్రవర్తించలేదన్నారు.దేశంలో వెల్లువెత్తుతున్న ప్రశ్నలకు ఉత్పన్నమవుతున్న సమస్యలకు మొట్టమొదట సమాధానం చెప్పాల్సింది ఈసీనే కదా అన్నారు.చేయాల్సిన తప్పులన్నీ చేస్తూ తప్పిదాలనే మార్గంగా ఎంచుకొని ఎన్నికల నిర్వహిస్తుండటమే కాకుండా ప్రశ్నిస్తున్న వాళ్లపై రాజ్యాధికారంలో ఉన్న నేతలను ఉసిగొలుపుతూ పక్కకు తప్పుకుంటున్న చరిత్రకు చరమగీతం పాడాలన్నారు.ఇదెక్కడి సంస్కృతో తెలియదు గాని బతికున్న మనుషుల్ని చంపి చూపించే స్థాయికి రాజకీయాలు చేరిపోతుండడం వాళ్ళ ఓట్లను రిగ్గింగ్ రూపంలో ఎన్నికల అధికారులచే వేయించుకొని రాజ్యాధికారం దక్కించుకొనడం ఎంతటి దుర్మార్గమో దానిని పసిగడుతూ దేశ ప్రజల మేల్కోవాలన్నారు.ఓట్ల దొంగల పని సులువుగా ఉందని అడ్డదారిలో రాజ్యాధికారాన్ని పొందుకోవడం కోసం రాత్రి పగలు కష్టపడుతూ ప్రభుత్వాలని ఏర్పరచుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.పైసా పలుకుబడి ఉన్నోడు రాజ్యాధికారాన్ని బలవంతంగా లాక్కుంటున్నారన్నారు.సుప్రీంకోర్టు ఎన్ని చివాట్లు పెట్టిన ప్రభుత్వాలకు సిగ్గు శరం రాకపోవడం ఎంతటి మొద్దుబాలనతనమో దేశ జనాలు అర్థం చేసుకోవాలన్నారు.విభజించి పాలించడం పార్టీలను విచ్ఛిన్నం చేయడం రాజకీయ రాబందులు చేసే ప్రధానమైన పనిగా వర్ణించారు.ప్రతిపక్ష నాయకులను వేటగాళ్ల వేటాడుతూ బలవంతపు రాజకీయాలకు పాల్పడే బదులు ప్రజాసేవలో హీరోలమనిపించుకొని దేశాన్ని పాలిస్తే ఎంతటి మేలు జరుగుతుందో ప్రభుత్వాలలో కొనసాగుతున్న నాయకులు ఇకనైనా సిగ్గు తెచ్చుకోండన్నారు.వ్యాపారాలు చేసే బ్రోకర్ నాయాల్లు కూడా రాజకీయ మేధావులను హీనంగా విమర్శిస్తుండడం సిగ్గు కరంగా ఉందన్నారు.రాహుల్ గాంధీ సామాన్యమైన నేతకాదంటూ 140 కోట్ల జనాభాకు ప్రతిపక్షనేత ప్రతినిధిగా కొనసాగుతున్నాడని రాహుల్ గాంధీని లేవనెత్తుతున్న ప్రతి ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర ప్రభుత్వాన్ని పాలిస్తున్న ఉన్నతమైన నాయకుల దగ్గర ఎన్నికల కమిషన్ దగ్గర సమాధానాలు దొరకడం లేదన్నారు.ఇప్పటికీ దేశంలో ఓటు చోరీ రాజకీయాలు పురుసత్గా సాగుతున్నాయన్నారు.స్వతంత్ర భారతదేశ కుట్ర దారుల చేతుల్లో చిక్కి పడిపోయిందన్నారు.గాలి మాటలు చెప్పుడు తప్ప గాయిది వెధవలకు ఏం తెలుసు అంటూ దేశంలో జరుగుతున్న మారణ హోమాలకు కారకులు ఎవరు అంటూ గట్టిగా అడిగారు.రాజ్యాధికార సాధనలో బహుజనులను బలి పశువుల వాడుకుంటూ విలవిలలాడిస్తున్నారే తప్ప రాజ్యాధికారంలో పాలి భాగస్తులను చేయాల్సింది పోయి బహుజనుల పాత్రను హరించి వేస్తున్నారన్నారు.బలవంతంగా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటున్న రాజకీయ రాబందులను ఎదిరించాలంటే రాజ్యాధికారం కోసం తెగేసి పోరాడాల్సిందేనంటూ అలాంటి పోరాటాలు చేస్తున్న రాహుల్ గాంధీకి పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలకతీతంగా సహకరించండి అని దేశ ప్రజలను కోరారు.ఏ ప్రభుత్వం ఏర్పడిన పరవాలేదు కానీ భారతదేశంలో ఉన్న పాటుగా విప్లవాత్మకమైన మార్పులు సంభవించబడకపోతే దేశం సమూలంగా నాశనం అవ్వడం ఖాయమన్నారు.ప్రస్తుత భారత దేశమే ఇంత దరిద్రంగా ఇరుక్కుపోయి ఉంటే భవిష్యత్తరం ఊహించగలమంటూ భారతదేశ ప్రజల ముందు భారతదేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా ఉంచారు.

# శివాల మర్రి పునః ప్రతిష్టపాన

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

అకాల వర్షాల కారణంగా నేలకు ఓరిగిపోయిన ఐనవోలు శివాలమర్రి చెట్టును ఎట్టకేలకు పునః ప్రతిష్టాపన గావించారు. ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు సోమవారం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన పనులు మూడు రోజులపాటు నిరాటంకంగా సాగాయి. రెండు భారీ క్రేన్లు రెండు జేసిబి ల సహాయంతో దాదాపు రెండు లక్షల వ్యయంతో గ్రామ ప్రజల అభీష్టం మేరకు ఎమ్మెల్యే సమక్షంలో చెప్పిన మాట ప్రకారం మాజీ ఎంపిటిసి బొల్లేపల్లి మధు గౌడ్ మూడు రోజులపాటు శ్రమించి శివాల మర్రిని పున ప్రతిష్టాపన చేయించారు. మర్రి పున ప్రతిష్టాపన పనులకు ఆటంకం కలిగిస్తున్న తన ఇంటి ప్రహారీ గోడని సైతం లెక్కచేయకుండా కూలగొట్టి రెండు భారీ క్రెళ్ల సహాయంతో అత్యంత చాకచక్యంగా శివాల మర్రిని నిలబెట్టుకొన్నారు.ఐనవోలు మల్లిఖార్జున దేవాలయ సమీపం లోని దాదాపు 200 ఏండ్ల చరిత్ర కలిగిన శివాలమర్రి చెట్టు గత వారం కురిసిన అకాల వర్షాల కారణంగా మర్రి చెట్టు నేలకు ఓరిగిపోవడంతో చెట్టు వేర్లు బయటపడిపోయాయి. ఈ పరిణామాన్ని గమనించిన ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు , టెస్కాబ్ ఛైర్మన్ మార్నెనీ రవీందర్ రావు సోమవారం క్షేత్రస్థాయిలో శివాల మర్రిని పరిశీలించిన సంగతి తెలిసిందే.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు సూచనల మేరకు, దాదాపు 2 శతాబ్దల చరిత్ర కలిగి, ఐనవోలు దేవాలయ పరిసరాలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోన్న ఈ చెట్టు ఐలోని మల్లన్న భక్తుల విశ్వాసాలకు నిదర్శనంగా నిలిచిన ఈ వృక్షాన్ని మళ్లీ పున ప్రతిష్టాపన చేసే మహత్తర కార్యక్రమం గురువారం విజయవంతంగా పూర్తయింది.



గతంలో కూడా శివాల మర్రి దగ్గరికి భక్తులు వెళ్లేందుకు గాను సీసీ రోడ్డు వేయించిన ఐనవోలు మాజీ ఎంపిటిసి బొల్లెపెల్లి మధు ఇప్పుడు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన ప్రకారంగా ఏన్నో వ్యయ ప్రయాసాలకొర్చి శివాల మర్రిని పున ప్రతిష్టాపన గావించినందుకు గానూ బొల్లెపెల్లి మధు గౌడ్ ను గ్రామస్తుల అభినందించారు. గత రెండు వందల సంవత్సరాల నుంచి అయినవోలు మల్లికార్జున స్వామి భక్తుల ప్రతీకగా నిలిచి ఆధ్యాత్మిక చిహ్నంగా ఉన్నటువంటి శివాల మర్రిని పున ప్రతిష్టాపన గావించే మహత్తర కార్యక్రమంలో నాకు భాగస్వామ్యం కల్పించినందుకు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కి అందుకు సహాయ సహకారాలు అందించిన టెక్సాబ్ ఛైర్మన్ రవీందర్రావు సహాయ సహకారాలు అందించిన అయినవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ కి ఆలయ ఛైర్మన్,అధికారులకు మరియు గ్రామ ప్రజలకు కి స్థానిక నాయకులకు మధు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాచీన శివాలయాలకు చిన్న చూపేలా?

**బిఆర్ఎస్ మండల నాయకులు రఘువంశీ గౌడ్**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రాచీన దేవాలయాలలో ఐనవోలు మల్లికార్జున స్వామి అతి ప్రాచీనమైనది.కాకతీయుల కాలంలో వెలిసిన ఈ దేవాలయం ఇప్పటికి చెక్కు చెదారకుండా ఉన్నదంటే కాకతీయుల కట్టడాలు ఎంత దృఢమైనవో అర్థం చేసుకోవచ్చని బిఆర్ఎస్ మండల నాయకులు గడ్డం రఘువంశీ గౌడ్ అన్నారు.గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు..దాదాపుగా 16 ఎకరాల పైచిలుకు ఆలయ విస్తీర్ణం కలిగిన దేవాలయం రాష్ట్రంలో మరెక్కడా లేదన్నారు.ఆలయం అన్ని వైపుల శిలా తోరణాలతో కాకతీయ కళా వైభవం ఉట్టిపాడుతుందన్నారు. ఆలయానికి ప్రధానంగా 5 ఉపదేవాలయాలు ఉన్నాయి.పాతఫైండర్ ప్రైవేట్ పాఠశాల దగ్గర కాకతీయ ఆనవాలు ఉన్న శివాలయన్ని కబ్జా చేశారు. ఐనవోలు మల్లన్న గుట్టపై కార్తీక మాసం సందర్భంగా జ్వాలా ద్విపం వెలిగించే సందర్భంలో ఊర గుట్ట పై శివాలయం మల్లన్న ఉపదేవాలయం నందిశ్వరుని సాక్షిగా ఆనవాలు ఏర్పడాయి.ఈమధ్య కాలంలో మల్లన్న గుట్టను సందర్శించగా శివాలయాలకు ప్రత్యేకంగా దక్షిణానదిగా కొలువుదిరిన కాలాబైరవ స్వామి ఆనవాలు బయట పడ్డాయి.మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమీపన కాకతీయుల కాలంనాటి శివాలయం ఆనవాలు కనిపిస్తున్నాయన్నారు.మండల కేంద్రంలో హరిజనవాడలో పురాతన కట్టడాలతో శివాలయం ఉన్నదన్నారు.ఐనవోలు గ్రామం నడిబొడ్డున దాదాపుగా 30అడుగుల ద్వాజ స్తంభంతోని నందిశ్వరుని గల శివాలయలు ఉన్నాయి ఈ ఆలయాలను పురాతన కాలంలో కాకతీయులు పూజలు చేసి ఎలాంటి యుద్ధానికైనా వెళ్లైవరన్నారు.కాకతీయుల కాలంనాటి కళా సంపద కలగర్భంలో కలిసి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మల్లికార్జున స్వామి భూములనుకొంత మంది స్వలాభాల కోసం కబ్జాలు చేస్తూ, మరి కొంతమంది భూములను నామరుపలేకుండా చేసి శివయ్యకే శఠగోపం పెట్టారు.మల్లికార్జున స్వామి ఆలయానికి మిగులు భూమి దాదాపుగా 4 ఎకరాలకు పైగా భూమి కలదు దానితో పాటు ఐనవోలు గ్రామంలో అక్కడక్కడ కొంత భూమి కలదు. అట్టి భూములు కబ్జాలకు గురయ్యే అవకాశం ఉన్నది.మండల కేంద్రంలో దాదాపుగా 100 సంవత్సరాలు క్రితం నుంచి మర్రిచెట్టు ఉన్నది ఆ మర్రి చెట్టును రానురాను శివాలమర్రిగా పెరుగాంచింది. ఆలయానికి వచ్చే భక్తులు మర్రిచెట్టు దగ్గరికి వచ్చి డప్పు చప్పులతో శివాలమర్రి నుండి మల్లన్న ఆలయానికి నృత్య ప్రదర్శన చేసుకుంటూ శివనామ స్మరణంతో ఓలింగ ఓలింగ అంటూ ఆలయానికి చేరుకునేవారు.ఇటీవల వర్షాల కారణంగా శివాలమర్రి నెలకొరిగింది. వెంటనే దేవాదాయ శాఖ స్పందించి పునః ప్రతిష్ట చేస్తున్నారు. శివాలమర్రిని కాపాడుటలో ఎలాంటి సందేహం లేదు కానీ దీనితో పాటు శివాలయాలపై దేవాదాయ శాఖ దృష్టి సారించాలన్నారు. శ్రీ మల్లికార్జున దేవస్థానానికి సంబందించిన 5 ఉపదేవాలయాలు,మల్లన్న మిగులు భూములతో పాటు ఇటీవలే మల్లన్న గుట్టపై గుర్తించిన కాలభైరవ స్వామి ఆలయాన్ని కాకతీయ కట్టడాలను కాపాడాలని స్థానిక మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే, దేవాదాయ ధర్మదాయ శాఖ, పురవాస్తు శాఖ అధికారులు తక్షణమే స్పందించి డిమాండ్ చేశారు.


# అణగారిన పరిశోధకునికి అరుదైన అవకాశం

**జాతీయ సదస్సులో పాల్గొన్న పరిశోధకుడు నమిలే సుమన్**

**పరిశోధన అంశంపై పేపర్ ప్రజెంట్ చేయనున్నారు**

**సుమన్‌కు దక్కిన అవకాశంపై పలువురు మేధావులు ప్రశంసించారు**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**




కాకతీయ విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ పరిశోధకుడు అరుదైన అవకాశం లభించడం అదృష్టంగా భావించనైనది. జనగామ పట్టణంలోని ధర్మకంచ కాలనీలో నివసించే నిరుపేద కుటుంబానికి చెందిన నమిలే ఎల్లయ్య బలమని దంపతుల కుమారుడు నమిలే సుమన్కు అంతర్జాతీయ స్థాయిలో మరో గొప్ప గౌరవం దక్కింది.ఈ నెల 18 నుంచి 20 వరకు మలేసియాలోని యూనివర్సిటీ టెక్నాలజీ మరాలో జరగనున్న ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సులో పాల్గొనమని ఆహ్వానం అందుకున్నారు. ఈ సదస్సులో ఆయన ఎఫెక్ట్ ఆఫ్ మెథడ్స్ ఆన్ ట్రైబల్ అండ్ నాన్ ట్రైబల్ యూనివర్సిటీ అట్లే అనే అంశంపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.నమిలే సుమన్ గకాకతీయ యూనివర్సిటీలో బిపిఎడ్, ఎంపి ఎడ్ పూర్తి చేసి, అథ్లెటిక్స్ రంగంలో విశేష ప్రతిభ కనబర్చారు. ఈనాడు వారు నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో 2002, 2004 సంవత్సరాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పలు విభాగాలలో గోల్డ్ మెడల్స్ సాధించి తన ప్రతిభను నిరూపించారు. అలాగే 2023-24లో ఆయన ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ కోచ్గా పనిచేసి, పురుషులు %-% మహిళలకు సమర్ధవంతమైన శిక్షణ అందించి, మెదక్ జిల్లాని రాష్ట్రస్థాయి ఛాంపియన్గా నిలిపారు.ప్రస్తుతం నమిలే సుమన్ కాకతీయ యూనివర్సిటీలో ఎన్ఐటి ప్రొఫెసర్ పి. రవికుమార్ పర్యవేక్షణలో పరిశోధన కొనసాగిస్తున్నారు.స్థానిక స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న నమిలే సుమన్ ప్రతిభపై కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ,అథ్లెటిక్స్ సంఘాలు, స్థానిక ప్రజలు గర్వపడుతున్నారు.

## మానవ సమాజానికి వెలుగునిచ్చే ఉపాధ్యాయ వృత్తి ముత్తారం మండలం గర్వకారణం బందెల సతీష్



**పెద్దపల్లి జిల్లా (ముత్తారం) జై భీమ్ న్యూస్**

ఉపాధ్యాయ వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, సమాజానికి మార్గదర్శకత్వం చూపే, తరతరాల భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన బాధ్యత. అదే భావాన్ని ఆచరణలో చూపుతూ ముత్తారం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యాలయంలో సేవలందిస్తున్న బండెల సతీష్, తన కృషి, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల అంకితభావం కారణంగా మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.

**ఉపాధ్యాయ వృత్తి గొప్పతనం...**

విద్యార్థులలోని ప్రతిభను వెలికితీయడం ఉపాధ్యాయులే చేస్తారు. పుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా, మానవత్వం, నైతికత, క్రమశిక్షణ వంటి విలువలను కూడా విద్యార్థులలో నాటేది గురువు. డాక్టర్లు ఒక మనిషి ప్రాణం కాపాడతారు, కానీ ఉపాధ్యాయులు సమాజాన్నే కాపాడతారు. "గురువే బ్రహ్మ, గురువే విష్ణువు, గురువే శివుడు" అన్న నానుడి వృత్తి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు బందెల సతీష్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. సంతోష్ కేసరి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. శ్రీ సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ రాపల్లి అశోక్, ప్రధానోపాధ్యాయులు గాదనవ రమేష్ తదితరులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు. విద్యార్థులు "మా సర్ మా గర్వకారణం" అంటూ హర్షధ్వానాలతో ఆత్మీయత వ్యక్తం చేశారు. మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు బందెల సతీష్ ఎంపికపై అభినందనలు తెలియజేశారు. ఆయన కృషి వల్ల విద్యార్థులు మాత్రమే కాదు, సమాజం మొత్తం ప్రగతిశీల దిశగా నడుస్తుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి విలువను మళ్లీ గుర్తు చేసిన ఈ ఘనత ముత్తారం మండలానికి గర్వకారణం, భవిష్యత్తు తరాలకు ప్రేరణ అన్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యం కోసం పట్టుదలతో చదవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

పరకాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలతో పాటు గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్. ప్రతి విద్యార్థి తాము ఎంచుకున్న లక్ష్యం కోసం పట్టుదలతో చదివి సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో తరగతి గదులు, కిచెన్, డార్మెట్రీ, పరిసరాల ను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ విద్యార్థినులను పాఠ్యాంశాలకు సంబంధించి తరగతి గదిలోని బోర్డు పై రాయించారు. విద్యార్థినులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులచేత పాఠ్యాంశాలను చదివించారు. ఆయా తరగతుల విద్యార్థినులతో మీ జీవిత లక్ష్యం ఏంటి, ఏం సాధించాలనుకుంటున్నారని అడగగా డాక్టర్, ఇంజినీర్స్ అవుతామని సమాధానమిచ్చా రు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎంచుకున్న లక్ష్య సాధనకు మరింత కష్టపడాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తామన్నారు. విద్యార్థినుల అభ్యసన, పఠన సామర్థ్యం తక్కువగా ఉందని, అభ్యసన సామర్థ్యం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరకాలలో ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న వసతులు, విద్యార్థుల సంఖ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల కోసం సాండ్ బజార్‌ను ప్రారంభించి ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించిన మంత్రి వివేక్ వెంకటస్వామి





**జై భీమ్ న్యూస్ మెదక్**

మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల కోసం సాండ్ బజార్, వైకుంఠధామం ప్రారంభించి ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించిన మంత్రి వివేక్ వెంకటస్వామి. మంత్రి వెంకటస్వామి మాట్లాడుతూ... గతంలో బి.ఆర్.ఎస్ హయాంలో సాండ్ మాఫియా పెద్ద ఎత్తున కొనసాగింది. ప్రజలు ఒక్కో ఫీటుకు 2,500 వరకు చెల్లించాల్సి వచ్చింది. కార్యకర్తలకు, మధ్యవర్తులకు భారీగా కమిషన్లు వచ్చేవి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ఆలోచనతో సాండ్ మాఫియా మొత్తాన్ని పూర్తిగా బంద్ చేశారు. తాను చెన్నూర్ ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఈ మాఫియాను పూర్తిగా నిలిపివేశానన్నారు. ఇప్పుడు టీ.ఎమ్.డీ.సీ ద్వారా ప్రజలకు సాండ్ ఫ్రీగా ఇస్తున్నారు. కేవలం ట్రాన్స్పోర్ట్ ఛార్జ్ మాత్రమే వసూలు చేస్తున్నాము . ఇది నిజమైన ప్రజా పాలన. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ముఖ్యమంత్రి ఇప్పటికే మన జిల్లాకు 10,000 ఇళ్లు శాంక్షన్ చేశారు. అందరూ బేస్‌మెంట్ వరకు కట్టుకొని, ఒక్కొక్కరికి లక్ష రూపాయలు అకౌంట్‌లో జమ చేయబడ్డాయన్నారు. విద్యారంగంలో కూడా పెద్ద పనులు జరుగుతున్నాయని, నర్సాపూర్‌లోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200 కోట్లతో ఆమోదం పొందిందని, త్వరలో పనులు మొదలవుతాయని, విద్యలో, ఆరోగ్యంలో ప్రజలకు మేలు జరగాలని కృషిచేస్తున్నామన్నారు. ఆరోగ్య రంగంలో కోవిడ్ సమయంలో ప్రజలకు పెద్దగా ప్రయోజనం లభించలేదని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స లభిస్తోందని. గత ఏడాదిలోనే మెదక్ జిల్లాలో 27,000 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని. అలాగే సీ.ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ?900 కోట్ల సహాయం అందిందన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి అప్పుల రాష్ట్రం చేసిన బి.ఆర్.ఎస్ పాలనతో పోల్చితే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేస్తూ, ప్రజలతో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటోందన్నారు. రేషన్ కార్డుల విషయంలో కూడా బి.ఆర్.ఎస్ కొత్త కార్డులు ఇవ్వలేదు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెదక్ జిల్లాలోనే 20,000 కొత్త రేషన్ కార్డులు, రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వబడ్డాయన్నారు. ఇది ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలిగిస్తోందన్నారు. ఇక గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లభించేలా అప్లై చేసుకోవాలని మీ గ్రామాల్లోని లబ్ధిదారులకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నవీన్ గుప్తా, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో ఆయా విశేషాలు వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన సంఘర్షణ ప్రదర్శనలు వుంటాయని డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారు. తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇ. వెంకట రామిరెడ్డి తదితరులు హాజరవుతున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్ అలేఖ్య పుంజాల ఆహ్వానిస్తున్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నిబంధనల మేరకు నాణ్యతతో త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు





**జై భీమ్ న్యూస్ వరంగల్**

గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, ఉపయోగించే మెటీరియల్, క్యూరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఎనిమిది మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పురోగ దశలో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిబంధనల మేరకు నాణ్యతతో త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, ఉపయోగించే మెటీరియల్, క్యూరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఎనిమిది మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పురోగ దశలో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

**తహసిల్, ఎం.పి.డి.ఓ కార్యాలయాల తనిఖీచేసిన కలెక్టర్**

దుగ్గొండి మండలంలోని తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ ప్రకారం తప్పకుండా జరగాలన్నారు. బయోమెట్రిక్ హాజరు ప్రకారం విధులకు ఆలస్యంగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్, ఆపరేటర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దారును ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీల పరిష్కరణ పురోగతిపై సమీక్షించి, రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి గణపతి, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.పిడిఓ కార్యాలయాల తనిఖీచేసిన కలెక్టర్. దుగ్గొండి మండలంలోని తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ ప్రకారం తప్పకుండా జరగాలన్నారు. బయోమెట్రిక్ హాజరు ప్రకారం విధులకు ఆలస్యంగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్, ఆపరేటర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దారును ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీల పరిష్కరణ పురోగతిపై సమీక్షించి, రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి గణపతి, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కృత్రిమ మేధ మానవ వనరుల సామర్థ్య పెంపుదలకు దోహదం చేస్తుంది!

**కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం**





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్: రీ షేపింగ్ ద లాండ్ స్కేప్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ అనే అంశంపై తెలంగాణ ఉన్నత విద్యా మండలి సహకారంతో కళాశాల కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ఘనంగా ముగిసింది.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం మాట్లాడుతూ కృత్రిమ మేధ మానవ వనరుల సామర్థ్య పెంపుదలకు దోహదం చేస్తుందని , ప్రస్తుత సిలబస్ లను అంతర్జాతీయ స్థాయిలో ఉన్నతీకరించాలని అన్నారు. సదస్సులో గౌరవ అతిథిగా విచ్చేసిన సెంట్రల్ యూనివర్సిటీ, పాండిచ్చేరి మేనేజ్మెంట్ ప్రొఫెసర్ బైరం ఆనంద్ మాట్లాడుతూ ఆగ్మెంటెడ్ రియాలిటీ,వర్చువల్ రియాలిటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా భారత దేశంలో రిటైల్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఎలా జరుగుతున్నదో వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ కామర్స్, బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన జాతీయ సదస్సులో ఆధునిక వాణిజ్య శాస్త్రపు రూపు రేఖల పునర్నిర్మాణంలో కృత్రిమ మేధ యొక్క పాత్రపై కూలంకుషంగా మేధావుల ద్వార చర్చలు జరగడం అభినందనీయమని అన్నారు.సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. పి .రాజిరెడ్డి రెండురోజుల జాతీయ సదస్సు రిపోర్ట్ ను అందించారు. జాతీయ సదస్సుకు వివిధ రాష్ట్రాల నుంచి 180 పరిశోధనా పత్రాలు రావడం గర్వించ దగినదని, ఇంటర్నేషనల్ జర్నల్లోనూ, .ఎస్.ఎస్.ఎన్, ఐ.ఎస్.బి.ఎన్లోనూ పరిశోధన పత్రాలను ప్రచురించామని, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యతను ఈ సదస్సు తెలియజేసిందని అన్నారు. సదస్సుకు సహకారం అందించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి,హైదరాబాద్ వారికి,సదస్సు నిర్వహణలో తోడ్పడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులు జాతీయ సదస్సు నిర్వాహకులను అభినందించారు. తదనంతరం అతిథులను పుష్పగుచ్ఛం,శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు,పరిశోధకులు,ఔత్సాహికులు టెక్నికల్ సెషన్లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. వారందరికీ అతిథుల చేతులమీదుగా సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా.డి.సురేష్ బాబు, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డా. సారంగపాణి అధ్యాపకులు డా.రాజు, డా.సుమలత,సమత, డా . పి.సురేష్ ,సుజాత, మధు,డా.యుగంధర్,డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్, రాజేశ్వరి,సునీత,రమేష్ కుమార్ వివిధ విభాగాల అధిపతులు, భోధన బోధనేతర సిబ్బంది,ఇతర కళాశాలల అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత ప్రజలందరి గుండెకాయ మన రాజ్యాంగం





**మనువాదం మెజార్టీ ప్రజల శత్రువు**

**రాజ్యాంగ రక్షణ కోసం ఐక్యం కావాలి**

**కె.వి.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

భారత ప్రజలందరి గుండెకాయగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మనువాదుల నుండి రక్షించుకోవాలని కే.వీ.పీ.ఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి మంద సంపత్ చెప్పారు, ఈరోజు కే.వీ.పీ.ఎస్ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం రామ్ నగర్ లోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏర్పడి 75ఏళ్లు గడిచినప్పటికి ఆ ఫలాలు సంపన్నులకే చెందుతున్నాయని సామాన్యులకు దక్కడం లేదని చెప్పారు దేశంలో 200 మంది కోటీశ్వరుల ఆస్తులు దేశంలో 40 శాతం మంది ప్రజల ఆస్తితో సమానంగా ఉందని, ఒక శాతం మంది చేతుల్లో 50 శాతం ఆస్తి పోగు పడిందన్నారు. ఆదాని ప్రపంచంలో 2వ కుబేరుడుగా ఎదిగాడని, కానీ దేశంలో దారిద్ర రేఖకు దిగువన 42 కోట్ల మంది ఉన్నారని పేర్కొన్నారు. 80 కోట్ల మంది రేషన్ బియ్యం కోసం ఎదురుచూస్తున్నారంటే దేశంలో పేదరికం ఎలా పెరిగిందో విధితమవుతుందన్నారు , బిజెపి 11 ఏళ్ల పాలన సామాజిక ఆర్థిక అంతరాలను మరింతగా పెంచిందన్నారు. ఆదానికి ఆకాశం ఎత్తు ఆస్తులు కూడబెడితే అత్యంత నిరుపేదలకు దరిద్రాన్ని కూడబెట్టిందన్నారు, కార్పొరేట్ పెట్టుబడిదారులకు లక్షల కోట్లరూపాయల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం, పేదలపై భారాలు మోపుతుందన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవం ఏ మతం ప్రమాదంలో లేదన్నారు. ఆ మతాల ముసుగులో రాజకీయాలు చేస్తున్న మతోన్మాదుల వల్లే సామాన్య పేదలు ప్రమాదంలో ఉన్నారని, రాజ్యాంగ హక్కులు కాలరాయటంతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగం ఏర్పడిన నాటి నుండి రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన వాళ్లే నేడు కేంద్రంలో రాజ్యమేలుతున్నారని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా మనుషుల మధ్య విభజన తీసుకువచ్చి అట్టడుగు పేదల హక్కులు కాలరాస్తుందన్నారు, మోడీ సర్కార్ హయాంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు 300 రెట్లు పెరిగాయని, బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడుతుందన్నారు. ఎస్సి ఎస్టి సబ్ ప్లాన్ చట్టాన్ని నీరుగార్చారని, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు ప్రధాన ఉపాధి వనరుగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి పని దినాలు కల్పించడం లేదన్నారు. కోట్లాదిమంది కార్మికులకు స్వాతంత్రం కంటే ముందు నుంచి ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్పొరేట్ దిగ్గజాలకు దోచి పెడుతున్నారని విమర్శించారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, ఫెడరల్ వ్యవస్థలను దెబ్బతింటున్నాయని, రాజ్యాంగ హక్కులను రక్షించుకోవడం ద్వారా భారత దేశ ప్రజలందరి గుండెకాయ లాగా ఉన్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు సాధన కోసం జరిగే ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, హనుమకొండ జిల్లాలోని దళితుల సమస్యలపై, దళిత వాడల సమగ్ర అభివృద్ధి కోసం దళితుల ఆర్థిక స్థితిగతులపై జిల్లాలోని అన్ని గ్రామాలలో అధ్యయనం చేసి రాబోవు కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై దళితుల హక్కులు సాధించేవరకు రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కులాంతర వివాహితుల వేదిక జిల్లా నాయకులు ఇస్లావత్ రవీందర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్, శనిగరపు జనార్ధన్,బొట్ల సారంగం, వేల్పుల రవి, కోడెపాక సదానందం, ఐత మారుతి, నకిరాకంటి సుకర్ణ, సిరిమల్ల సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు

**కలెక్టర్‌తో మాట్లాడిన కెటిఆర్**

**రైతులకు అన్యయం చేస్తే మరో లగచర్ల అంటూ హెచ్చరిక**

**వికారాబాద్,సెప్టెంబర్18(జై భీమ్ న్యూస్):**

రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా స్పందించారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు మారుస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. అలైన్‌మెంట్‌ను మార్చి రోడ్డు నిర్మాణం చేపడితే మరో లగచర్ల ఘటన రిపీట్ అవుతుందని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కేటీఆర్ హెచ్చరించారు . గతంలో ఆమోదించిన రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం అలైన్‌మెంట్‌ని మార్చి సర్వే నెంబర్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది.అయితే, గతంలో నిర్మించ తలపెట్టిన మార్గంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉండటంతో అలైన్‌మెంట్‌ను మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అలైన్‌మెంట్ మార్పుతో రైతులు భారీగా భూములు కోల్పోతున్నారు. ఈ విషయంపై వారం రోజులుగా వివిధ పద్ధతుల్లో నిరసన వ్యక్తం చేశారు అన్నదాతలు. అధికారులు తమను పట్టించుకోవడం లేదని కేటీఆర్‌ను కలిశారు. మోమిన్‌పేట మండల గ్రామాల రైతులు. అనంతరం కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఫోన్‌లో మాట్లాడారు కేటీఆర్. పేద రైతుల భూములను గుంజుకొని వారికి అన్యాయం చేస్తే మరో లగచర్ల ఘటన చోటు చేసుకుంటుందని కలెక్టర్‌ను హెచ్చరించారు. అయితే, కలెక్టర్‌ను హెచ్చరించిన వీడియో వికారాబాద్ జిల్లా వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తోంది.

## కుమారుడి వివాహ రిసెప్షన్ కోసం పెట్టే ఖర్చును, రైతులకు యూరియా బస్తాలు కొని ఇస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసం కలిసిన మిర్యాలగూడ శాసన సభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి 2 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. కుమారుడి వివాహ రిసెప్షన్ కోసం ఖర్చు చేయాలనుకున్న డబ్బును నియోజకవర్గంలోని రైతులకు ఉపయోగపడే కార్యక్రమంగా మార్చుకోవాలని భావించి 2 కోట్ల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి కి అందించారు. లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు, నల్గొండ లోక్‌సభ సభ్యులు కుందూరు రఘువీర్ తో వచ్చి ముఖ్యమంత్రి ని కలిసి చెక్కును అందించారు. ఆ డబ్బును మిర్యాలగూడ నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో దాదాపు లక్ష మంది రైతులకు ఒక్కొక్కరికి ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందజేయాలని కోరారు. లక్ష్మారెడ్డి, తన కుమారుడు సాయి ప్రసన్న వివాహ రిసెప్షన్ మిర్యాలగూడలో నిర్వహించాలని భావించినప్పటికీ దాన్ని రద్దు చేసుకుని ఆ డబ్బును రైతులకు ఉపయోగపడే కార్యక్రమం చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. రైతులకు ప్రయోజనం కలిగించే ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి అభినందించారు.

## టీ.జీ క్యాబ్ 87 పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న మార్నేనీ రవీందర్ రావు





**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ 87వ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు. ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై,టర్నోవర్స్, జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పని తీరు మరియు పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ, నాబార్డ్ సర్క్యులర్ల అమలుపై,వ్యవసాయ రుణాలు,రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం సిమ్లాలో జరిగిన జాతీయ సహకార సదస్సులో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు కి అవార్డు రావడం జరిగింది..ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గ సభ్యుల చేతులమీదుగా బ్యాంకు సిబ్బంది అవార్డు తీసుకోగా ,ఉత్తమ ప్రతిభకు గాను టీ.జీ.క్యాబ్ కి అవార్డు వచ్చిన సందర్భంగా ఎం.డి ని, సీ.జీ.ఎం ని ఉద్యోగస్తులను చైర్మన్, పాలకవర్గం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులైన, వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,మెదక్ డి.సి.సి.బి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,నల్గొండ డి.సి.సి.బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,నిజామాబాద్ డి.సి.సి.బి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి,మహబూబ్ నగర్ డి.సి.సి.బి చైర్మన్ మామిల్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి,ఖమ్మం డి.సి.సి.బి చైర్మన్ దొండపాటి వేంకటేశ్వర రావు,ఆదిలాబాద్ డి.సి.సి.బి చైర్మన్ అడ్డి.బోజా రెడ్డి,అడిషనల్ రిజిస్ట్రార్ నంద కిషోర్,టేస్కాబ్ ఎం.డీ వై. కృష్ణా రావు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బచ్చాను పెట్టి గెలిపిస్తా

**కెటిఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్**

**హైదరాబాద్,సెప్టెంబర్18(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తానని కెటిఆర్‌కు మంత్రి పొంగలేటి సవాల్ విసిరారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్‌పై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కెటిఆర్ ఆలోచించాలని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. మూడున్నర సంవత్సరాల తర్వాత కెటిఆర్ ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ మంత్రి పొంగులేటి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఎన్ని సీట్లు- వచ్చాయో స్థానిక ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి అన్నే సీట్లు- వస్తాయని పొంగులేటి ఎద్దేవా చేశారు. గురువారం మంత్రి పొంగులేటి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 20 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ






### బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి
### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ.వెంకట రెడ్డి అన్నారు, గురువారం రోజున కలెక్టరెట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ,సమీక్షా సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. సెప్టెంబర్ 20 నుండి 26 వరకు వరకు జిల్లాలోని ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ తో పాటు మరో ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సంస్థలకు సంబంధించిన భవనాల ఫిట్నెస్,వాటర్ ప్యూరిఫికేశన్,శానిటేషన్ సర్టిఫికెట్స్ సంబంధిత శాఖల నుండి తీసుకొనుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి మాట్లాడుతూ సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించిన అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సూచనలతో రూపొందించుకోవాలని అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకావాలని అన్నారు. అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో. ఆర్డినేటర్ సీ.హెచ్. అవంతి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, డాక్టర్ పరికి సుధాకర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, బాల సదనం సూపరింటెండెంట్ కళ్యాణి, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ.మాధవి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సంగి చైతన్య విజయ్ కుమార్, సుజాత, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ













**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

తెలంగాణా ప్రజల గుర్తింపు బతుకమ్మ" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం లోని వివిధ విభాగాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నా, బోధనా, బోధనేతర ఉద్యోగుల, విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, పూల పండుగ, ప్రకృతి ని ఆరాధించే పండుగ, గ్రామా, పట్టణ, ధనిక, బీదా అనే తేడా లేకుండా చేసుకునే పండుగ అని, మన సంస్కృతికి అద్దం పట్టే పండుగ, చోళుల కాలం నుంచి ఉనట్టు గా అబివర్నించారు, ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా పాల్గొనే పండుగ అని, ఒక్కొక్క పువ్వు ని విశిష్టించారు, కంప్యూటర్ సైన్సు విభాగం లో డాక్టర్ రమ, ఇంగ్లీష్ విభాగం లో డాక్టర్ ఆర్.మేఘనా రావు, స్టాటిస్టిక్స్ విభాగం లో డాక్టర్ జె శ్రీనివాస్, కామర్స్ కళాశాల లో ఆచార్య పి. అమరావేణి అద్వర్యం లో బతుకమ్మ పండుగలను ఎంతో ఉత్సహంగా, పాటల తో, లయబద్ధమైన నృత్యాల తో పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో ఆచార్య వరలక్ష్మి, ఆచార్య ఎస్. జ్యోతి, ఆచార్య ఎస్. సవితా జ్యోత్స్న, డాక్టర్ మమత, డాక్టర్ బి.దీపా జ్యోతి, డాక్టర్ సౌజన్య, ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య ఎస్. నరసింహ చారి, డాక్టర్ రమేష్, డాక్టర్ ఫణి, డాక్టర్ ప్రగతి, డాక్టర్ నీలిమా, డాక్టర్ సలోని తదితరులు పాల్గొన్నారు, రంగోలి, మంచి అలంకరణ బతుకమ్మ బహుమతులు ప్రకటించారు, ప్రసాధాలు వితరణ చేశారు.

# ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా పట్టించుకోరా

### కృష్ణా జలాల వాటా వదులుకోమన్న సిఎం చేస్తున్నదేంటి
### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీ ఎంపి వినోద్

**హైదరాబాద్,సెప్టెంబర్18(జై భీమ్ న్యూస్):**

అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం యత్నిస్తుంటే.. ఇప్పటికీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోవడంపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ అంశంపై తెలంగాణ భవన్లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. కృష్ణా ట్రిబ్యునల్ 2013లో అల్మట్టి ప్రాజెక్టు ఎత్తుకు సంబంధించి తీర్పు ఇచ్చింది. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ తీర్పుపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆందోళనల నేపథ్యంలో అప్పటి ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేస్తే ట్రిబ్యునల్ తీర్పుపై స్టే వచ్చింది. 2014లో తెలంగాణ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టు స్టే కొనసాగించేలా చర్యలు చేపట్టింది. సుప్రీం కోర్టు స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు ప్రయత్నిస్తోంది. నిన్న కర్ణాటక ప్రభుత్వం అల్మట్టి ప్రాజెక్టు విస్తరణ కోసం లక్షా 33 వేల ఎకరాల భూ సేకరణ చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది. ఈ భూ సేకరణ కోసం రెండేళ్లలో రూ. 70 వేల కోట్లు- ఖర్చు పెట్టాలని కర్ణాటక లక్ష్యంగా పెట్టు-కుంది. కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. కర్ణాటక అల్మట్టిపై నిర్ణయం తీసుకుని రెండు రోజులు అవుతున్నా సీఎం రేవంత్ రెడ్డి ఇంకా స్పందించలేదు. సుప్రీంకోర్టు స్టే పెండింగ్లో ఉండగానే కర్ణాటక అల్మట్టి ఎత్తు పెంచడానికి తీసుకున్న నిర్ణయంపై తక్షణమే మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. కృష్ణా నదిలో ఒక్క నీటి చుక్కను వదలుకోమని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఓ సమీక్ష సమావేశంలో చెప్పారు. మరి కర్ణాటక అక్రమంగా అల్మట్టి ఎత్తు పెంచుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ కర్ణాటక నిర్ణయంపై స్పందించారు. అల్మట్టి ఎత్తు పెంచితే తమ రాష్ట్రంలోని రెండు జిల్లాలు సాంగ్లీ, కొల్హాపూర్ జిల్లాల్లో ముంపు ఉంటు-oదని మహారాష్ట్ర సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. అల్మట్టి ఎత్తు పెంపును ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమని అడ్డుకుని తీరుతామని ఫడ్నవీస్ హెచ్చరించారు అని వినోద్ కుమార్ గుర్తు చేశారు. కేసీఆర్పై ద్వేషమే తప్ప రేవంత్ రెడ్డికి కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం చేయాలని లేదు. కేసీఆర్ పట్టు-దలతోనే సెక్షన్ 3 ప్రకారం కృష్ణా ట్రిబ్యునల్లో వాదనలు జరుగుతున్నాయి. కేసీఆర్ కృష్ణా ట్రిబ్యునల్ కోసం 33 లేఖలు కేంద్ర ప్రభుత్వానికి రాశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తగ్గించారని కేసీఆర్పై రేవంత్ రెడ్డి పదే పదే నిందలు వేస్తున్నారు. నిన్న కూడా సెప్టెంబర్ 17 వేడుకల ప్రసంగంలోనూ కేసీఆర్పై రేవంత్ రెడ్డి విషం చిమ్మారు. తెలంగాణ ఏర్పడ్డ నెల రోజులకే కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు- కోసం లేఖ రాశారు. కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటు-ను మహారాష్ట్ర, కర్ణాటక వ్యతిరేకించినా కేసీఆర్ మాటనే చివరకు నెగ్గింది. కేసీఆర్పై నిందలు మాని అల్మట్టిపై కర్ణాటక దూకుడును రేవంత్ రెడ్డి అడ్డుకోవాలి. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకే రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నారా..? రేవంత్ రెడ్డి ఇప్పటి-కై-నా సుప్రీంకోర్టులో కర్ణాటకకు వ్యతిరేకంగా కంటెంప్ట్ పిటిషన్ వేయాలి. అల్మట్టి ఎత్తు పెరిగితే తెలంగాణకు భారీ నష్టం వాటిల్లుతుంది.. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించాలి అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

## శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో ఈనెల 22 తారీకు నుండి అక్టోబర్ 4వ తారీఖు వరకు పద్మాక్షి దేవి శరన్నవరాత్రి మహొత్సవాలు






**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

శ్రీ హనుమద్గిరి పద్మక్షి దేవాలయం లో ఈనెల 22 నుంచి అక్టోబర్ 4 వరకు పద్మక్షి దేవి శరన్న నవరాత్రులు మహొత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ వేదపండితులు నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని తెలిపారు. ఈ ఈరోజు ప్రెస్ క్లబ్ లో పత్రికా విలేకరుల సమావేశంలో బ్రోచర్ ఆవిష్కరరించారు. గుట్టపైకి కూడా రోడ్డు సౌకర్యం ఏర్పాటు చెయడం జరిగింది అని భక్తుల సౌకర్యార్థం మంచినీటి వసతి పార్కింగ్ ఏర్పాట్లు విద్యుత్తు దీపాలంకరణ సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ నిమజ్జనోత్సవం, తిప్పోత్సవం కార్యక్రమాలను నిర్వహించబడుతున్నవి, ప్రతిరోజు అమ్మవారిని అభిషేకము ప్రత్యేక అలంకరణ పూజలు చండీ హవనము ప్రతిరోజు నిర్వహించబడును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో తరించగలరాని, ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ వేద పండితులు షణ్ముఖ పద్మనాభ అవధాని, కనుకుంట్ల రవికుమార్,నీలారపు రాజకుమార్, పోలు.లక్ష్మణ్, సేవా సమితి సభ్యులు ఈ యొక్క పత్రిక సమావేశంలో పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహొత్సవాలకు ఆహ్వానం





**వరంగల్ జై భీమ్ న్యూస్**

శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈనెల 22వ తేదీ నుండి పది రోజులపాటు అత్యంత వైభవోపేతంగా జరగనున్న శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహొత్సవాలలికు ఆహ్వాన పత్రికలను ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి కార్యనిర్వాహక అధికారి రామల సునీత, భద్రకాళి శేషు, ఆలయ సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి, హనుమకొండ డిఆర్ఓ వైవి గణేష్, ఇతర ముఖ్యాధికారులు అజిత్ రెడ్డి, భీమ్రావులకు ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. ఆలయ ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రి మహొత్సవాలు ప్రతి సంవత్సరం విశేషంగా నిర్వహించబడతాయి. ఈసారి మరింత వైభవోపేతంగా జరుగనున్నాయి. అధికారి వర్గం, ప్రజానీకం అందరూ పాల్గొని అమ్మవారి కటాక్షం పొందాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.

## ఉప్పల్ గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### 7 మంది అరెస్ట్.. రూ.4,000 నగదు, 4 బైక్‌లు సీజ్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో 7 మంది నిందితులను అదుపులోకి తీసుకొని, రూ.4,000 నగదు, 4 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఈ దాడి నిర్వహించగా, గ్రామంలో చాలాకాలంగా రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు తేలింది. నిందితులపై కేసులు నమోదు చేసి, మరింత విచారణ జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. పేకాట, జూదం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ విడిచిపెట్టం. గ్రామాల్లో ఇలాంటి స్థావరాలపై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని పోలీసులు హెచ్చరించారు.

# వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి






**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**2025-26 వానాకాలం ధాన్య కొనుగోలు జిల్లా లక్ష్యం 2లక్షల 50వేల మెట్రిక్ టన్నులు కలెక్టర్**
**జిల్లా వ్యాప్తంగా 260 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వానా కాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సంవత్సరంలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, సుమారు 260 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లినర్లు, డ్రైయ్యర్లు, త్రాగునీరు , టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ సీజన్లో ఏ గ్రేడ్ రకం క్వింటాలు ధాన్యానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 ప్రభుత్వం ధర నిర్ణయించిందని సన్నరకం ధాన్యానికి ప్రోత్సాహకం ఇస్తున్నందున అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం గుర్తింపు కోసం గ్రెయిన్ కాలిఫర్స్(డయల్ మైక్రోమీటర్) అందుబాటులో ఉంచాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం గుర్తింపులో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని, ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డి.ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, డి.ఎం సురేఖా, డి.ఆర్డీ.ఓ రామిరెడ్డి , డి.సి.ఓ నీరజ, డి.ఎ.ఓ అనురాధ, జిల్లా రవాణా అధికారి శోభన్, జిల్లా తునికల కొలతల అధికారి, రైస్ మిల్లర్లు అసోసియేషన్ ప్రతినిధులు, రవాణా గుత్తేదారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## వేగా గోల్డ్ అండ్ డైమండ్ జ్యువలర్స్ ఎగ్జిబిషన్ విశాఖపట్నంలో ప్రారంభం



**విశాఖపట్నం (జై భీమ్ న్యూస్ ప్రతినిధి) :**

వేగా గోల్డ్ అండ్ డైమండ్ వారిచే ఈనెల18,19, 20 తేదీలలో ఐటీసీ దీవే గ్రాండ్ బే హెూటల్ లో అతిపెద్ద బ్రైడల్ జ్యువలర్స్ ప్రదర్శన మరియు సేల్స్ ఏర్పాటు చేశామని వేగా జ్యువలర్స్ బిజినెస్ హెడ్ కళ్యాణం శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడిమెట్ల రాధా, మరియు ( సినీ నటుడు వైవ్య హర్ష తల్లి ) చెమ్ముడు రమాదేవి ప్రారంభించారు. రాధ మాట్లాడుతూ వేగా జ్యువలర్స్ వారు వైజాగ్ లో ఎగ్జిహిబిషన్ ఏర్పాటు చేసినందుకు వేగా జ్యువలర్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు కావాల్సిన డిజైన్ లు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. వేగా జ్యువలర్స్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ రావు మాట్లాడుతు ప్రస్తుతం భారీగా బంగారు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులకి గోల్డ్ అభరణాల పై అతి తక్కువ తరుగు,మాజూరిలో తగ్గింపు, పోల్కి అభరణాల పై తరుగు,మాజూరి చార్జీలు లేకుండా మరియు వజ్ర అభరణాల పై ప్రత్యేకమైన తగ్గింపులు ఇస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు.ప్రత్యేకమైన డిజైన్ ల కోసం విశాఖపట్నం నుండి హైదరాబాద్,విజయవాడ నగరాలకు వెల్లాల్సి అవసరం లేకుండా చాలా డిజైన్స్ లతో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఈ యొక్క అవకాశాన్ని విశాఖపట్నం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రావణ లక్ష్మి 2025 విన్నర్స్ దివ్య రాజేష్,పొట్నూరు బిందుశ్రీ ఆంధ్రప్రదేశ్,తెలంగాణ మార్కెటింగ్ మేనేజర్స్ అల్లం బాలదుర్గప్రసాద్, సి.సింహాచలం, మేనేజర్ లు కనకం గౌరీ శంకర్, ముసునూరి కిరణ్ కుమార్ మరియు మార్కెటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబాల శివారులో నాలుగు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఈ హరికృష్ణ**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మానేరు వాగు నుండి కల్లుపల్లి గ్రామానికి చెందిన 4 ఇసుక ట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా హనుమకొండ వైపు అక్రమంగా తరలిస్తున్నప్పుడు, కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు వద్ద పోలీసులు అడ్డుకుని సీజ్ చేశారు. సీజ్ చేసిన ట్రాక్టర్ల యజమానులు ఎండీ. యాకూబ్ పాషా, దూలం వేణు, జిల ఐలు కొమురు, నల్లవెల్లి శ్రీకాంత్ వీరు అందరూ పోతిరెడ్డిపల్లి గ్రామం, వీణవంక మండలంకు చెందినవారని పోలీసులు తెలిపారు. ఈ చర్యను కమలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఈ. హరికృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు” అని ఇన్స్పెక్టర్ హరికృష్ణ హెచ్చరించారు.

## ఐదుగురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణలో ఐదుగురు ఐపీఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు మంజూరు చేసింది. ఇప్పటివరకు అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎ ఎస్పీ)గా విధులు నిర్వహిస్తున్న వీరికి అదనపు ఎస్పీ (అడిషనల్ ఎస్పీ) హెూదా కేటాయించింది. అయితే, ప్రస్తుతం ఉన్న స్థానాల్లోనే వీరు కొనసాగనున్నారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

IPS – Certain transfers and postings – Notified.

GENERAL ADMINISTRATION (SPL.B) DEPARTMENT

G.O.Rt.No.1271 Dated:18.09.2025.
Read:-

From the Director General of Police, Telangana, Hyderabad Rc.No. 9/G1/2025, Dated: 20.08.2025.

***

ORDER:

The following transfers and postings are notified:-

1. Sri Avinash Kumar, IPS (RR:2021), ASP, Bhainsa, Nirmal is transferred and posted as SDPO, Bhainsa, Nirmal, in the rank of Addl.SP.
2. Ms. Sheshadrini Reddy Suruconti, IPS (RR:2021), ASP, Vemulawada, R.Sircilla is transferred and posted as SDPO, Vemulawada, R.Sircilla in the rank of Addl.SP.
3. Sri Shivam Upadhyaya, IPS (RR:2021), ASP, Etumagaram, Mulugu is transferred and posted as SDPO, Etumagaram, Mulugu, in the rank of Addl.SP.
4. Ms. Kajal, IPS (RR:2021), ASP, Utnoor, Adilabad is transferred and posted as SDPO, Utnoor, Adilabad, in the rank of Addl.SP.
5. Sri Kankanala Rahul Reddy, IPS (RR: 2021), ASP, Bhongir, Rachakonda is transferred and posted as ACP, Bhongir, Rachakonda in the rank of Addl.SP.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K.RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Members of Service concerned through the Director General of Police, Telangana, Hyderabad.
The Director General of Police, Telangana, Hyderabad.
The Special Chief Secretary to Government, Home Department.
The Pay and Accounts Officer, Hyderabad.
The Principal Secretary to Governor, Raj Bhavan, Hyderabad.
Copy to: -
The Secretary to Government of India, Ministry of Home Affairs, North Block, New Delhi – 110 001
The Principal Accountant General (A&E), Telangana, Hyderabad
The PS to Principal Secretary to CM.
The PS to CS/PS to Secy (GAD)/PA to Additional Secy (AIS).
The General Administration (Spl.A/Spl-C/Spl-D/ACCOM-B/AR&T)Department.
SF/SCs

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

**ప్రమోషన్ పొందిన అధికారులు..**

శేషాద్రిని రెడ్డి వేములవాడ ఏఎస్పీ అదనపు ఎస్పీ, అవినాష్ కుమార్ భైంసా ఏఎస్పీ అదనపు ఎస్పీ, శివం ఉపాధ్యాయ ఏటూరునాగారం ఏఎస్పీ అదనపు ఎస్పీ, కంకణాల రాహుల్ రెడ్డి భువనగిరి ఏఎస్పీ అదనపు ఎస్పీ, కాజల్ సింగ్ ఉట్నూర్ ఏఎస్పీ అదనపు ఎస్పీ ఏఎస్పి స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ స్థాయికి పదోన్నతి. అదే ప్రాంతాల్లో కొనసాగింపు ప్రస్తుత పదవుల్లో మార్పులు లేవు. చక్కటి సేవలు, పనితీరు ఆధారంగా ఈ ప్రమోషన్లు ఇవ్వబడ్డాయి. ఈ ప్రమోషన్లతో ఆయా జిల్లాల్లో శాంతి భద్రతా పరిరక్షణలో మరింత పటిష్టత వస్తుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ స్నేహశబరిష్**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా పోషణ మాసం మొదటి రోజున జిల్లా కలెక్టర్ ఛాంబర్ లోపోషణ మాసం గోడ పత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సెంటర్ లోనే తినాలి అన్నారు, జిల్లా వ్యాప్తంగా పోషణ మాసం రోజు వారి ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహిచాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జె. జయంతి, డి. ఆర్.డి. ఓ ఎం.శ్రీను, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఇక్త తెధర్ అహ్మద్, డి.ఈ.ఎం.ఓ అశోక్ రెడ్డి,హనుమకొండ (యూ) ప్రాజెక్ట్ సిడిపిఓ విశ్వజ, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, మహిళా సాధికారత మిషన్ శక్తి కోఆర్డినేటర్ కళ్యాణి పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్ క్రింద భూములు కోల్పోతున్న రైతులతో అర్బిట్రేషన్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**జై భీమ్ న్యూస్ వరంగల్**

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గురువారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163 ఎన్.హెచ్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నెక్కొండ మండలంలోని తోపనపల్లి, ఆలంఖానిపేట రైతులతో ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. భూములు కోల్పోయిన రైతులకు అవార్డ్ పాస్ చేసేందుకు ఈ ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీఓ ఉమారాణి, తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో విశ్వ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్. శ్రీనన్న అందరివాడే సినిమా తీయాల్సిందే

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**




ప్రజా ఉద్యమాల్లో ఎప్పుడూ ముందుండే నాయకుడు, పేదల కష్టాలను తన కష్టాలుగా భావించే యోధుడు తన జీవితాన్ని ప్రజల కోసం అర్పించిన త్యాగమూర్తి తన సొంత సంపదను ప్రజలే కుటుంబమని భావించి పంచిన దాతృత్వశీ తన విధేయతతో రాజకీయాల్లో ఒకే పార్టీ జెండాకు కట్టుబడి నిలిచిన నిజాయితీ గల నాయకుడు ఆయనే ఎస్. శ్రీనన్న.

**ప్రజా ఉద్యమాల యోధుడు..**

ఎన్నో ఏళ్లుగా రోడ్లమీద, బహిరంగ సభల్లో, గల్లీ–గల్లీ తిరిగి ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారు. విద్యార్థుల నుండి రైతుల వరకు కార్మికుల నుండి గిరిజనుల వరకు ప్రతి వర్గం కోసం గళమెత్తారు. కర్రకట్టినంతటి శక్తివంతమైన ఉద్యమాల వెనుక నిలిచిన బలమైన భుజం శ్రీనన్నది.

**దాతృత్వ దానం.. “ఇంటికో గడియారం”**

రాఘవ కన్స్ట్రక్షన్స్ ద్వారా సంపాదించిన సంపదను సొంతం చేసుకోలేదు. ప్రజలే తన కుటుంబం అన్న దృక్పథంతో వేల కోట్ల రూపాయల సంపదను ఇంటికో గడియారం రూపంలో పంచారు. ఇలాంటి నాయకత్వం మన చరిత్రలో అరుదైనది.

**రాజకీయాల్లో విజేత..**

ఎన్నో ఏళ్లుగా ఎన్నికల బరిలో అడుగుపెట్టి ఎప్పుడూ గెలుపే సాధించారు. ఒక్కసారి ఎంపీగా, ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి, ఓటమి రుచి ఎప్పుడూ చూడని ఘనత సాధించారు. అందుకే ఆయనను ప్రజలు జయకేతనం అని గౌరవిస్తారు.

**విధేయతకు ప్రతీక..**

ఈ కాలంలో పార్టీ మారడం ఫ్యాషన్‌లా మారింది. కానీ, శ్రీనన్న ఒకే పార్టీకి విధేయతతో అంకితమై, అదే జెండా కింద ప్రజాసేవ కొనసాగిస్తున్నారు. విధేయత అంటే ఏమిటో చూపిన అరుదైన రాజకీయ నాయకుడు.

**అవినీతికి దూరం..**

దశాబ్దాలుగా ఎదురుచూసి వచ్చిన మంత్రి పదవిలో కూడా స్వచ్ఛతతో నిలిచారు. అవినీతి అనే మచ్చ ఒక్క రూపాయికి కూడా తగలకుండా, ఈడీ దర్యాప్తు జరిగినా “కల్పనలలో కూడా తప్పు లేని నీతిమంతుడు”గా నిలిచారు. అందుకే ప్రజలు ఆయనను “నిజాయితీకి ప్రతీక” అని పిలుస్తారు. సినిమా తీయాల్సిందే ఎందుకంటే ఈ అన్ని అంశాలను కలిపితే ప్రజా ఉద్యమాల నాయుడు, దాతృత్వపు దానవీరుడు, ఎన్నికలలో అజేయుడు, పార్టీకి విధేయుడు, అవినీతి రహిత రాజకీయ నాయకుడు.

# నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

**శాశ్వత పరిష్కారం చూపాలంటూ ఆదేశం**





**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

నగరంలో నీట మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ గురువారం పరిశీలించారు. అమీర్‌పేటలోని గాయత్రి కాలనీ, మాధాపూర్‌లోని అమర్ సొసైటీ, బాగ్‌లింగంపల్లి లోని శ్రీరాంనగర్‌లలో హైడ్రా కమిషనర్ పర్యటించారు. అమీర్‌పేట వద్ద కాలువల్లో పూడిక తీయడంతో సాఫీగా వరద సాగుతోందని ఇదే మాదిరి నగరంలోని అన్ని చోట్ల నీటి మునకకు మూలాలను తెలుసుకుని సమస్య పరిష్కరించాలని హైడ్రా కమిషనర్ సూచించారు. పై నుంచి భారీ మొత్తంలో వస్తున్న వరద నీరు మైత్రి వనం వెనుక ఉన్న గాయత్రినగర్‌ను ముంచెత్తుతోందని.. ఇక్కడ కూడా కాలువలలో సిల్ట్ తొలగించి వరద ముప్పు సమస్యతను తొలగించాలని అక్కడి నివాసితులు కమిషనర్‌ను కోరారు. పై నుంచి నాలాల్లో పూడిక తీసుకుని వస్తున్నామని.. ఇక్కడ కూడా పరిష్కార చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఏ.వీ రంగనాథ్ హామీ ఇచ్చారు.

**దుర్గం చెరువులో నీటిమట్టం తగ్గించాలి..**

దుర్గం చెరువులో నీటి మట్టం పెరగడంతో పై భాగంలో ఉన్న అమర్ సొసైటీతో పాటు అనేక కాలనీలుకు వరదనీరు పోటెత్తుతోందని స్థానికులు కమిషనర్ ఏ.వీ రంగనాథ్ కి తెలిపారు. చెరువు నీటి మట్టం తగ్గిస్తే కొంతవరకు సమస్య పరిష్కారమౌతుందని సూచించారు. ఈ విషయమై ఇరిగేషన్, జీ. హెచ్.ఎం.సీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. క్లౌడ్ బరస్ట్ తో అనూహ్యంగా గంట వ్యవధిలోనే 15 సెంటీమీటర్లకు పైగా వర్షం పడడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. ఆ పరిస్థితులను తట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కమిషనర్ సూచించారు.

**శ్రీరాంనగర్ సమస్యకు రెండు రోజుల్లో పరిష్కారం..**

బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్లో వరద నీరు పోయేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ సూచించారు. ఇందుకు గాను శ్రీరాంనగర్ నుంచి హుస్సేన్‌సాగర్ వదర కాలువలో కలిసేలా ప్రత్యేక నాలాను నిర్మించాలన్నారు. నేరుగా హుస్సేన్ సాగర్ వరద కాలువలో కలపకుండా.. కొంతదూరం కొనసాగించి నాలాను కలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు రోజుల్లో ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఉన్న నాలాను బంద్ చేసి.. అక్కడ ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేస్తున్నారని.. ఆ నాలాను పునరుద్ధరిస్తే వెంటనే సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు కమిషనర్‌కు తెలిపారు. శ్రీరాంనగర్‌లో వందలాది గృహాలకు దారి లేకుండా పోయిందని నడుం లోతు నీటిలో ఇళ్లకు ఎలా వెళ్లేదని స్థానికులు కమిషనర్ ముందు వాపోయారు. మోటార్లు పెట్టి తోడుతున్నా సమస్య పరిష్కారం కావడంలేదని.. ఇక్కడ ఉన్న ఖాళీ స్థలంలోంచి నాలాను తీసుకెళ్లి హుస్సేన్‌సాగర్ వరద కాలువలో కలిపాలని కోరారు.

# బంగ్లా చొరబాటుదారులకు అండ

**ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం**

**రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా**

**పాట్నా,సెప్టెంబర్18(జై భీమ్ న్యూస్):**

ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటు-దారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటు-దారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా' అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు- సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీ-వల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# ఘనంగా జిల్లా స్థాయి చేతివ్రాత పోటీల బహుమతి ప్రధానోత్సవం





**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లాస్థాయి చేతివ్రాత పోటీల బహుమతుల ప్రధానోత్సవం స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో అత్యంత భవ్యంగా జరిగింది. జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో పారమిత విద్యాసంస్థల సహకారంతో పోటీలు నర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల విభాగాల్లో పోటీలు జరిగాయి. దాదాపు 500 మందికి పైగా విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. మొత్తం రూ.66,500/- నగదు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరిగింది. గెలుపొందిన విద్యార్థుల విభాగం (పాఠశాలలు, కళాశాలలు) మొదటి బహుమతి %-% రూ.5,000/-, రెండవ బహుమతి %-% రూ.4,000/-, మూడవ బహుమతి రూ.3,000/-, 4వ బహుమతి రూ.2,000/-, 5వ బహుమతి రూ.1,000/-, కన్సోలేషన్ బహుమతులు రూ.500 చొప్పున 5మంది విద్యార్థులకు అందజేశారు. ఉద్యోగుల విభాగంలో మొదటి బహుమతి రూ.5,000/- , రెండవ బహుమతి రూ.4,000/-, మూడవ బహుమతి రూ.3,000/-, 4వ బహుమతి రూ.2,000/-, 5వ బహుమతి రూ.1,500/-, కన్సోలేషన్ బహుమతులు రూ.1,000 చొప్పున 15మంది ఉద్యోగులకు అందజేశారు. చేతివ్రాతకు పూర్వ వైభవం తీసుకురావడమే మా లక్ష్యం" కలెక్టర్ పమేలా సత్పతి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి సృజనాత్మక పోటీలు ప్రోత్సాహం ఇస్తాయి" పారమిత చైర్మన్ డా. ఇ. ప్రసాద రావు. హాజరైన ప్రముఖులు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, జిల్లా విద్యాధికారి యస్. మొండయ్య, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద రావు, పోటీ కోఆర్డినేటర్ అభినవ్ దిడ్డి, న్యాయనిర్ణేత దిడ్డి సతీష్, పారమిత డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, కవితా ప్రసాద్, శర్మిష్ఠ, గోపీకృష్ణ, వివిధ మండలాల విద్యాధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొనడంతో సందడి వాతావరణంలో ముగిసింది.

# వల్బాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రయోగశాల గ్రంథాలయం ప్రారంభం





**కరీంనగర్ జిల్లా (ఎల్కతుర్తి) జై భీమ్ న్యూస్**

వల్బాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి పాల్గొని, విశ్రాంత ఉపాధ్యాయులు తాడూరి రమేష్ ఇచ్చిన 50 వేల రూపాయల విరాళంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయంను, సత్యనారాయణ గ్రానైట్స్ వారు ఇచ్చిన 50 వేల రూపాయల విరాళంతో ఏర్పాటు చేసిన ప్రయోగశాలను దాతలతో కలిసి ప్రారంభం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని చెబుతూ ప్రభుత్వ పాఠశాల లో అన్ని వసతులు కలిగిన ఒక మంచి గ్రంథాలయం ను ఏర్పాటు చేసినందుకు ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డిని అభినందించారు. పాఠశాలలో ప్రతీ తరగతికి విధిగా గ్రంథాలయం పీరియడ్ ను కేటాయించి అమలు చేయాలని కోరారు. విద్యార్థులు గ్రంథాలయం లో వారికి నచ్చిన మరియూ వారి స్థాయికి తగిన పుస్తకాలు ఎంచుకుని చదవాలి అని చెప్పారు. ముందుగా చిన్న చిన్న కథల పుస్తకాలు, శతక పద్యాలతో ప్రారంభం చేసి క్రమంగా పుస్తకాల స్థాయిని పెంచాలని కోరారు. పుస్తక పఠనం ఒక అలవాటుగా మారాలని సూచించారు.చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అనే కందుకూరి వీరేశలింగం పంతులు సూక్తిని ఉటంకిస్తూ భవిష్యత్ లో విద్యార్థులు మంచి పుస్తకాలు కొనే అలవాటును చేసుకోవాలని చెప్పారు. విరామ సమయంలో వ్యక్తికీ పుస్తకాలే మంచి నేస్తాలు అని చెప్పారు. పుస్తక పఠనం విద్యార్థిలో గల జ్ఞాన తృష్ణ ను తీర్చడమే కాకుండా మంచి నడవడిక కలిగిన మేధావిగా మార్చుతుంది అని చెప్పారు. అదేవిధంగా పాఠశాల ప్రయోగశాలలు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పతంను పెంచుతాయని చెప్పారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలను ప్రయోగ పూర్వకంగా బోధించినట్టియితే సులభంగా విషయ అవగాహన అవుతుంది అని చెప్పారు. ఉపాధ్యాయులు విధిగా పాఠ్య ప్రణాళిక లో ఇచ్చిన ప్రయోగాలను, కృత్యాలను చేయించాలని చెప్పారు. ప్రయోగశాలలో కృత్యాధార బోధన చేయాలని చెప్పారు. విద్యార్థి స్వయంగా చేయడం ద్వారా నేర్చుకుంటాడని చెప్పారు. పాఠశాల ప్రయోగశాలలు భవిష్యత్ శాస్త్రవేత్తల కర్మాగారాలు అని చెప్పారు. పాఠశాల ప్రయోగశాలల వలన విద్యార్థిలో శాస్త్రీయ ఆలోచన పెరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా దాతలు తాడూరి రమేష్ ని, సత్యనారాయణ గ్రానైట్స్ భాగస్వామి భూమయ్యలను జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దుర్గా భవాని, పాఠశాల చైర్మన్ నీరజ, దాతలు తాడూరి రమేష్ భూమయ్య, గ్రామ మాజీ సర్పంచ్ లు, రత్నాకర్, ప్రతాప్, రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, వెంకట సుహాసిని, పద్మలత, కళ్యాణి, రమాదేవి, ప్రేమ్ ప్రసాద్ రావు,అఖిల, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**21 వేయి స్తంభాల గుడాలో తొలి బతుకమ్మ**

**గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా సంబరాలు**

**మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి**

**హైదరాబాద్,సెప్టెంబర్18(జై భీమ్ న్యూస్):**

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు- చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా



# సమస్యల నుంచి ఎన్నో నేర్చుకున్నానన్న సమంత

స్టార్ హీరోయిన్ సమంత తన జీవితానుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలను పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, సినీ రంగంలో కథానాయికగా కెరీర్, గ్లామర్, అభిమానుల ఆదరణ వంటివేవీ శాశ్వతం కావనే జీవిత సత్యాన్ని తాను గ్రహించినట్లు వెల్లడించారు. తాను ఎదుర్కొన్న సమస్యలే తనకు ఎన్నో విషయాలను నేర్పించాయని ఆమె పేర్కొన్నారు. తాను కేవలం ఒక నటిగా మిగిలిపోవాలని కోరుకోలేదని, అంతకుమించి సమాజంపై పెద్ద ప్రభావాన్ని చూపాలని ఆకాంక్షించినట్లు సమంత తెలిపారు. ఒక నటిగా ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడానికి అదృష్టంతో పాటు మరెన్నో అంశాలు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ విషయాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. సమంత చేసిన ఈ తాత్విక వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. గత కొంతకాలంగా సమంత కెరీర్ కాస్త నెమ్మదించిన విషయం తెలిసిందే. మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో పోరాడి కోలుకున్న తర్వాత, ఆమె మునుపటిలా వరుస చిత్రాలతో బిజీగా లేరు. ఇటీవల 'శుభం' అనే చిత్రంతో నిర్మాతగా మారి, అందులో అతిథి పాత్రలో కనిపించారు. ఈ సినిమాకు మంచి ప్రశంసలు దక్కినప్పటికీ, తన తదుపరి ప్రాజెక్టుల గురించి ఆమె నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. త్వరలో ఓ తమిళ చిత్రంతో మళ్లీ ప్రేక్షకులను పలకరించనున్నారని వార్తలు వస్తున్నా, వాటిపై స్పష్టత రావాల్సి ఉంది. ఏదేమైనా, సమంత వ్యాఖ్యలకు ఆమె అభిమానులు పూర్తి మద్దతు తెలుపుతూ, ఆమె మళ్లీ వెండితెరపై కనిపించాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అజిత్ అంటే పిచ్చి ప్రేమ..



## కానీ ఆయన ఒక్క మాటతో షాకయ్యా: మహేశ్వరి

తమ అభిమాన నటులపై ప్రేమను పెంచుకోవడం సహజం. కానీ ప్రేమను వ్యక్తపరిచేలోపే ఎదుటివారి నుంచి ఊహించని మాట వస్తే ఎలా ఉంటుంది? సరిగ్గా ఇలాంటి అనుభవమే తన జీవితంలో జరిగిందని సీనియర్ నటి, 'గులాబి' ఫేమ్ మహేశ్వరి తాజాగా వెల్లడించారు. తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్‌పై తనకున్న ప్రేమను బయటపెట్టేలోపే, ఆయన తనను చెల్లెలు అని పిలిచి షాకిచ్చారని ఆమె పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' అనే టాక్ షోలో మహేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తాను తమిళ హీరో అజిత్‌కు పెద్ద అభిమానినని, ఆయనతో కలిసి 'ఉల్లాసం', 'నీసమ్' అనే రెండు చిత్రాల్లో నటించానని తెలిపారు. ఆ సమయంలో ఆయనపై తనకు విపరీతమైన క్రష్ ఏర్పడిందని ఆమె గుర్తుచేసుకున్నారు. "రెండో సినిమా చిత్రీకరణ ఆలస్యం కావడంతో అజిత్‌తో ఎక్కువ సమయం గడిపే అవకాశం దొరికింది. నా మనసులోని మాట ఆయనకు చెప్పాలని చాలాసార్లు ప్రయత్నించాను. కానీ ధైర్యం సరిపోలేదు. షూటింగ్ చివరి రోజున, ఇక ఆయనతో సమయం గడిపే అవకాశం ఉండదని చాలా బాధపడ్డాను. నా దిగులును గమనించిన అజిత్ నా దగ్గరికి వచ్చారు" అని మహేశ్వరి వివరించారు. ఆ సమయంలో అజిత్ తనతో, "నువ్వు నా చెల్లెలు లాంటి దానివి. నీకు ఎలాంటి సమస్య వచ్చినా నాకు చెప్పు" అని అన్నారని మహేశ్వరి తెలిపారు. ఆ మాట వినగానే తాను షాక్‌కు



గురయ్యానని, దాంతో తన ప్రేమను ఇక ఎప్పటికీ వ్యక్తపరచలేకపోయానని ఆమె చెప్పుకొచ్చారు. అలా తన ప్రేమకథ మొదలవకముందే ముగిసిపోయిందని ఆమె సరదాగా వ్యాఖ్యానించారు. మహేశ్వరి వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# మాజీ ఐపీఎస్ అధికారిణి ఫిర్యాదు..

## రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు

సంచలనాలకు, వివాదాలకు చిరునామాగా నిలిచే సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'దహనం' వెబ్ సిరీస్‌కు సంబంధించి వర్మపై హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఓ రిటైర్డ్ ఐపీఎస్ అధికారిణి చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే, మావోయిస్టుల నేపథ్యంతో తాను రూపొందించిన 'దహనం' వెబ్ సిరీస్‌లో రిటైర్డ్ ఐపీఎస్ అధికారిణి అంజనా సిన్హా పేరును ఆమె అనుమతి లేకుండా వాడుకున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై అంజనా సిన్హా నేరుగా పోలీసులను ఆశ్రయించారు. తన ప్రమేయం లేకుండా, కనీస సమాచారం ఇవ్వకుండా వెబ్ సిరీస్‌లో తన పేరును ప్రస్తావించారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, సిరీస్‌లోని కొన్ని సన్నివేశాలను తానే చెప్పినట్లుగా వర్మ చిత్రీకరించారని చెప్పడం కూడా పూర్తిగా అవాస్తవమని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, తన పేరును దుర్వినియోగం చేసినందుకు రామ్ గోపాల్ వర్మపై చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను కోరారు. అంజనా సిన్హా ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన రాయదుర్గం పోలీసులు, రామ్ గోపాల్ వర్మపై ఐదు వేర్వేరు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. గతంలో ఏపీ రాజకీయాలపై సినిమాలు, వ్యాఖ్యలతో పలు వివాదాల్లో చిక్కుకున్న వర్మ, ఇప్పుడు 'దహనం' వెబ్ సిరీస్‌తో మరోసారి న్యాయపరమైన చిక్కులను ఎదుర్కోబోతున్నారు.



# కల్కి 2లో దీపిక పదుకొణె నటించడం లేదు

## అధికారికంగా ప్రకటించిన వైజయంతి మూవీస్



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రం సీక్వెల్‌పై చిత్ర బృందం ఓ కీలక ప్రకటన చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటించడం లేదని నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ అధికారికంగా వెల్లడించింది. పార్ట్ 2 కథకు ఆమె పాత్రే కీలకం కానున్న తరుణంలో వెలువడిన ఈ వార్త అభిమానులను, సినీ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ మేరకు వైజయంతి మూవీస్ తమ ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో దీపికా పదుకొణె భాగస్వామ్యం ఉండబోదని వారు స్పష్టం చేశారు. "మొదటి భాగం నిర్మాణంలో సుదీర్ఘకాలం కలిసి ప్రయాణం చేసినప్పటికీ, ఈ భాగస్వామ్యంలో అవసరమైన అనుసంధానం కుదరలేదు. ఇంతటి భారీ ప్రాజెక్టుకు సంపూర్ణ నిబద్ధత చాలా అవసరం, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తమ ప్రకటనలో పేర్కొన్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన 'కల్కి 2898 ఏడీ' జూన్ 27, 2024న విడుదలై ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో 'సుమతి' అనే కీలక పాత్రలో దీపిక నటించారు. గర్భవతిగా ఉన్నప్పటికీ షూటింగ్‌లో పాల్గొని తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. కథానుసారం, రెండో భాగంలో సుమతి పాత్రే అత్యంత ప్రధానమైనది. అలాంటి సమయంలో ఆమె ప్రాజెక్ట్ నుంచి వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. దాదాపు రూ.600 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాలు నటించారు. మొదటి భాగం విజయం తర్వాత రెండో భాగంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇప్పుడు దీపికా స్థానంలో సుమతి పాత్రను ఎవరు పోషిస్తారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కుటుంబంలో గొడవలపై మంచు లక్ష్మి ఏమన్నారంటే..!

మంచు కుటుంబంలో నెలకొన్న విభేదాలపై మంచు లక్ష్మి తాజాగా స్పందించారు. ఈ నెల 19 న తన చిత్రం 'దక్ష' విడుదల కానున్న సందర్భంగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ప్రతీ కుటుంబంలోనూ సమస్యలు సహజమని అన్నారు. కుటుంబంలో ఓ సమస్య ఎదురైనప్పుడు ఆ ఫ్యామిలీలో అందరూ బాధపడతారని చెప్పారు. అయితే, తాము అద్దాల మేడలో ఉంటున్నామని, ఏది మాట్లాడినా దానిని వక్రీకరించి తమకు నచ్చిన విధంగా రాసుకునే రోజుల్లో ఉన్నామని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏదైనా మాట్లాడటం కంటే మౌనంగా ఉండటమే ఉత్తమమని తాను భావించినట్లు ఆమె తెలిపారు. అందుకే తమ కుటుంబ వ్యవహారాలపై మౌనం పాటించినట్లు మంచు లక్ష్మి స్పష్టం చేశారు. తమ కుటుంబంలో ఎవరు హిట్ అందుకున్నా తాను ఆనందిస్తానని, మనోజ్ సినిమా మిరాయ్ విజయాన్ని తాను కూడా ఎంజాయ్ చేస్తున్నానని మంచు లక్ష్మి పేర్కొన్నారు. ఒకరి కష్టం వృథా కావాలని తాను ఎన్నడూ కోరుకోనని చెప్పారు. సినిమా రంగంలో ఎన్ని ఇబ్బందులు ఉంటాయో ఒక ఆర్టిస్ట్ గా తనకు తెలుసన్నారు. ఒక ఆర్టిస్ట్‌గా తన కుటుంబ సభ్యులకు సలహాలు ఇస్తానని చెప్పారు. గతంలో ఏది ఒప్పు, ఏది తప్పు అని ఆలోచించేదాన్నని, ఇప్పుడు మాత్రం దీని వల్ల నేను ఆనందంగా ఉంటానా, బాధపడతానా అని ఆలోచిస్తున్నానని మంచు లక్ష్మి వివరించారు.

